ఎండాకాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

ఆర్కియాలజీ శాఖ డైరెక్టర్ భారతి హోలికేరి అధికారులకు ఆదేశం

త్రాగునీటి సమస్యను పరిష్కరించే విధంగా మండల స్థాయి అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్

సిద్దిపేట, 08 ఏప్రిల్ (వాయిస్ టుడే బ్యూరో ప్రతినిధి) అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎండాకాలంలో జిల్లాలో తాగునీటి ఇబ్బంది ఏర్పడకుండా చూడాలని ఆర్కియాలజీ శాఖ డైరెక్టర్ భారతి హోలికేరి అధికారులను అదేసించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోజిల్లాలో త్రాగునీటి సరఫరా పై ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ గ్రిడ్,మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్లు, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లతో సమావేశం నిర్వహించి మండలాలు మరియు మున్సిపాలిటీల వారీగా రివ్యూ చేసి తగుఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా భారతి హోలికేరి మాట్లాడుతూ జిల్లాలతో త్రాగునీరు సరఫరా క్రమ పద్ధతిలో సాగుతుంది, వర్షాలు ప్రారంభం అయ్యే వరకు కూడా జిల్లాలోని గ్రామాలు, పట్టణాల్లో ఇంటింటికి సరఫరా చేసేందుకు అవసరమైన త్రాగనీరు వనరులు అందుబాటులో ఉన్నాయి కానీ ఒకవేళ వర్షాలు పడడం లేట్ అయితే అప్పటికి త్రాగునీరు ఇబంది లేకుండా సరఫరా చేసేలా ముందస్తు ప్రణాళికతో వెళ్లాలని అన్నారు. త్రాగునీటి సరఫరా చేసే చివరి గ్రామం వరకు కూడా ఇబ్బంది లేకుండా త్రాగునీరు సరఫరా అయ్యేందుకు అవసరమైన చోట స్థానిక నీటి వనరులను ఉపయోగించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, మున్సిపల్ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ ఇంజనీర్లు అందరూ సమన్వయంతో పనిచేసి సమస్య తలెత్తే ప్రమాదం ఉంటే ముందుగా గుర్తించి సమస్య రాకుండా చూడాలని అన్నారు. ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే ఈ నెల 15వ తేదీలోగా పరిష్కరించాలని అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 08457 230000 టోల్ ఫ్రీ నెంబర్ కు గ్రామం మరియు మున్సిపాలిటీలో నుండి నీటి సమస్యపై ఫిర్యాదు వస్తే స్పందించి వెంటనే పరిష్కరించి త్రాగునీటి ఇబ్బందులు తీర్చాలని అన్నారు. సమస్య తీవ్రత గా ఉన్నప్పుడు జిల్లా కలెక్టర్ కు తెలియజేయాలని అన్నారు. త్రాగునీటి సమస్యలు చెప్పే ప్రజలకుతో మర్యాదగా ప్రవర్తించి సమస్యను పరిష్కరించి ప్రజల మన్ననలను పొందాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి మాట్లాడుతూ మండల స్థాయి అధికారులంతా అప్రమత్తంగా ఉండి త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని, 1 హెచ్ పి, 3 హెచ్ పి, 5 హెచ్పి మోటార్లను అదనంగా అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

జామా మసీదులో ఘనంగా ఇఫ్తార్ విందు

తూప్రాన్, ఏప్రిల్ 8 (వాయిస్ టుడే ప్రతినిధి):- మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల అతిపెద్ద జామా మసీదులో ముస్లిం సోదరులకు భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మరియు ఎండి. బురాన్ ఆధ్వర్యంలో భారీ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసినారు. ఈ ఇఫ్తార్ దావత్ లో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ తాజా మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముస్లిం సోదరులతో ఉపవాసంను విరమింప చేసినారు. తెలంగాణ ప్రజలందరినీ అల్లా సుఖ సంతోషాలతో చూడాలని, ప్రార్థనలు చేసినారు. పార్లమెంట్ ఎన్నికలలో మెదక్ అభ్యర్థిగా నిలబడ్డా వెంకట్రామిరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవాలని ముస్లిం సోదరులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అల్లాను మనసారా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ బురాన్, ఎం.డి అహ్మద్, రబ్బానీ, షబ్బీర్ అలీ, షేక్ అఖిల్, నూరి భాయ్, మంచూర్, సత్తార్, షేక్ ఖలీల్, అప్పర్, ఫారుక్, ఆసిఫ్, నాయకులు మన్నె శ్రీనివాస్, ఆబోతు రాజు యాదవ్, చక్రవర్తి, ప్రభాకర్ రెడ్డి, రమేష్, గుమ్మడి శ్రీనివాస్, మల్లికార్జున్ గౌడ్, దశరథ, కార్యకర్తలు, ముస్లిం సోదరులు, బి ఆర్ ఎస్ కార్యకర్తలు, పాల్గొన్నారు.

సుజాతనగర్ ఎంపిపి సీపీఐ కైవసం

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : కొత్తగూడెం నియోజకవర్గం లో కీలకమైన సుజాత నగర్ మండల పరిషత్ అధ్యక్షురాలిగా సీపీఐ కి చెందిన భూక్యా పద్మావతి కాంగ్రెస్ సహకారం తో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం సుజాతనగర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎన్నిక జరగగా మొత్తం 8 మంది ఎంపిటిసి సభ్యులకుగాను 7 గురు ఎంపీటీసీ సభ్యులు హాజరై నూతన ఎంపిపిగా సీపీఐ కు చెందిన భూక్య పద్మావతి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఒక ఎంపీటీసీ సభ్యురాలు గైర్హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ గా ఎన్నికైన పద్మావతి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఎంపీపీ పదవిని పార్టీ నాకు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని, ఎంపీపీగా నియమ నిబద్ధత కలిగి బాధ్యతలను నిర్వర్తిస్తానని అన్నారు. నా ఎన్నికకు సహకరించిన మిత్రపక్షాలైన కాంగ్రెస్ పార్టీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సుజాతనగర్ మండల కేంద్రంలోని సిపిఐ ఆఫీసు నందు పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఎంపీపీని ఘనంగా సన్మానించారు. అనంతరం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనీ సాంబశివరావు మాట్లాడుతూ పార్టీకి కష్ట కాలంలో అండగా ఉన్నవారికి, పార్టీ అభివృద్ధికై కష్టపడ్డ వారికి తప్పకుండా సముచిత స్థానం ఉంటుందని అన్నారు. నూతనంగా ఎన్నికైన ఎంపీపీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, మండల కార్యదర్శి భూక్యా దస్రు, తాళ్ల వెంకటేశ్వర్లు, భాగం శేషభూషణం, జక్కుల రాములు, కోమారి హనుమంతరావు, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, కళ్లెం సత్యనారాయణ, ధనలక్ష్మి, గోవిందు, దేవరగట్ల రాంబాబు, బైకానీ కృష్ణ, పూర్ణచందర్, కోమరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వినోద్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 8 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. 12వ తేదీన జరిగే పెద్దపల్లి పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశం కోసం మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసే బెల్లంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి వంశీకి భారీ మెజారిటీ ఇవ్వాలని కోరారు.



ప్రభుత్వ అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న ఇతర పార్టీల నాయకులు

:- ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ప్రభుత్వ అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న ఇతర పార్టీల నాయకులను కాంగ్రెస్ జెండా కప్పి సాధారంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆహ్వానించారు. బిఅరెస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ సొంతగూటికి చేరుకున్నారు. గుండాల మండల మాజీ పార్టీ అధ్యక్షుడు,డిసిసిబి మాజీ డైరెక్టర్ మరిపడిగా గ్రామ మాజీ సర్పంచ్ దుంపల శ్రీనివాస్ ఆదివారం రోజు యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య గారు పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. వీరితోపాటు మాజీ ఎంపిటిసి బోయిని రామ్మల్లు, తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన జిల్లా అధ్యక్షుడు నామత్కర్ నవీన్ ఎస్ఎఫ్ఐ

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి. ఏప్రిల్ 8బీ నిర్మల పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి బాలికల ఆశ్రమ పాఠశాల,ఇద్గామ్ ను సోమవారం ఎస్ ఎఫ్ ఐ, TAVS సంఘాల ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. విద్యార్థులు గత రెండు నెలల నుండి తాగడానికి మంచి నీళ్లు ఇతర అవసరాలకు నీళ్లు అందడం లేదు అనే విషయం పరిశీలన లో వచ్చింది .అని ఈ విషయం ను .అక్కడున్న పాఠశాల వార్డెన్ గారిని నీళ్ల గురించి అడుగితే ఇంకా రెండే నెలలు ఉంది కదా..! అని నిర్లక్ష్యం గా,బాధ్యత లేకుండా మాట్లాడుతూ ఉండడంతో పలువురు నాయకులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.విద్యార్థులకు కనీస అవసరాలు కూడా తీర్చడం లేదు అని విద్యార్థులకు నాసికరమైన భోజనం కూడా అందిస్తున్నారు అనే విషయం తెలిసింది, అని. తెలిపారు.హాస్టల్ లలో ప్రభుత్వం మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి విద్యార్థుల ఆరోగ్యాలను కాపాడాలి అని.వెంటనే జిల్లా అధికారులు స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలి అని ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు నామత్కర్ నవీన్ డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్ టీ ఏ వి ఎస్ రాష్ట్ర సహాయకర్యధర్శి సోమేష్ పాల్గొన్నారు.

వంశీ గెలుపునకు కృషి చేస్తాం

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 8 2024 (వాయిస్ టుడే) : తాండూర్ మండలంలోని ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ భారీ మెజార్టీతో గెలుపునకు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ తాండూర్ మండల నాయకులు తాళ్లపల్లి శంకర్ గౌడ్, జైన సాంబయ్య, రామచందర్ తెలిపారు. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ మండలంలో పర్యటించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేశారు.

శాంతిఖని గనిపై ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 8 2024 (వాయిస్ టుడే) : రంజాన్ పండుగను పురస్కరించుకొని బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని గని క్యాంటీన్లో సోమవారం రాత్రి ముస్లింలకు ఇఫ్తార్ విందు నిర్వహించారు. టీబీజీకేఎస్, ఐఎన్టియుసి, హెచ్ఎంఎస్ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విందులో ముస్లిం కార్మికులు, మైనార్టీ నాయకులు పాల్గొని విందును స్వీకరించారు. అంతకుముందు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పలు యూనియన్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మైనార్టీ బాధ్యతను ఎం ఎ లతీఫ్ అప్పగింత

అదిలాబాద్ లోక్సభ అభ్యర్థి సుగుణక్కను భారీ మెజార్టీతో గెలిపించడమే ముందున్న సవాల్

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 8 : నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎం ఏ లతీఫ్ కు మైనార్టీ బాధ్యతలను అప్పగిస్తున్నట్లు వెల్లడించాయి. వాయిస్ టుడే ప్రత్యేక ఇంటర్వ్యూ ద్వారా కొన్ని విషయాలు చర్చించడం జరిగింది ఈ సందర్భంగా గతంలో.తమ పార్టీ ప్రభుత్వం లేని సమయంలో కూడా ప్రతిపక్షంలో ఉండి జెండా మోసిన వ్యక్తికి అధిష్టానం గుర్తించడం గర్వించదగ్గ విషయమని తెలిపారు కారోన వంటి కష్ట సమయంలో కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ మైనార్టీల తరుపున వారి హక్కుల సాధన కోసం కృషి చేసినట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వాన్ని నిలిపేందుకు. గతంలో పాదయాత్ర కూడా నియోజకవర్గ లో చేయడం జరిగింది అని. తెలిపారు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో మంచి అభివృద్ధి కనిపిస్తుందని తమ అధినేత్రి సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లపై ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి రాబోయే లోక్సభ ఎన్నికల్లో తమ ఎంపీ అభ్యర్థి సుగుణక్కను భారీ మెజార్టీతో గెలిపించి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా శ్రీహరి రావుకు నారాయణరావు పటేల్ ఆనందరావు పటేల్ కు పార్టీ అధినేత రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు.

జిల్లా కలెక్షర్ ఎస్. వెంకట్రావు

సూర్యాపేట ,ఏప్రిల్ 8(వాయిస్ టుడే ప్రతినిధి) జిల్లాలో ప్రజలు ఉగాది పండుగను సుఖ సంతోషాల నడుమ కుటుంబ సమేతంగా జరుపుకోవాలని , ఉగాది పండుగ సందర్భంగా అందరికి మంచి జరుగాలని కలెక్టర్ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ముందస్తు ఉగాది వేడుకలు

రాయికల్ : ఎప్రిల్ 08(వాయిస్ టుడే) రాయికల్ మండలంలోని వివేక వర్ధిని, ప్రగతి , విశ్వశాంతి ప్రైవేట్ పాఠశాలల యందు క్రోధి నామ తెలుగు నూతన సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా జరిగాయి. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో హాజరు కాగా ఉగాది పండుగ విశిష్టతకు సంబంధించిన అంశాలపై విద్యార్థులకు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు తెలుగు నూతన సంవత్సరంగా తెలుగు వారందరూ మంచిని కాంక్షిస్తూ జరుపుకునే పండుగ అని ఉగాది రోజునే పంచాంగ శ్రవణం, షడ్రుచులు కలిగిన ఉగాది పచ్చడి, చిన్నారులకు కుడుకల పేర్లతో ఇల్లంతా సందడి గా పిండి వంటలతో ఆహ్లాదకరంగా ఉంటుందని జీవితంలో కష్ట సుఖ దుఃఖ, సంతోషాలతో కూడిన జీవిత పరమార్థాన్ని సుచించేలా ఉగాది పచ్చడి రుచులు ఉంటాయని తెలిపారు.

జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : జిల్లా ప్రజలకు, అధికార యంత్రంగానికి, ఉద్యోగులకు, కార్మిక వర్గానికి కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నూతన తెలుగు సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తెలుగు ప్రజలు కొత్త ఏడాదిలో ఎలాంటి కష్టాలు రాకుండా సుఖ సంతోషాలతో గడపాలని, ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేరాలని ఆకాంక్షించారు. విద్యార్థులు, యువకులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని ఈ లక్ష్యాల సాధనకు శ్రమించాలని సూచించారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ ఏప్రిల్ 8 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ పట్టణంలో బురాన్ గడ్డ వద్ద నూర్ మసీదులో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మంజూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న తర్వాత, ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపావాస దీక్ష విరమింపజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనదని, భారతదేశం కుల మతాలకు అతీతంగా అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉండటం దేశ ఔన్నత్యాన్ని చాటి చెబుతుందని అన్నారు. కార్యక్రమంలో నేతలు బాలక్రిష్ణారెడ్డి, కోళ్ళ వెంకటేష్, శంషుద్దీన్, నూరుద్దీన్ , రహీం పటేల్, శాలం బిన్ ఉమర్, ఫయాజ్, కావలి తాయప్ప, రాజశేఖర్ రెడ్డి, వల్లంపల్లి లక్ష్మణ్, అన్వర్ హుస్సేన్, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, ఇమ్రాన్ షేక్అన్వార్, వసీమ్,నయీమ్, అజీజ్ , ఆశఫాక్, ఇబ్రహీం పాల్గొన్నారు.